క్లుప్తంగా

వాలీబాల్ టోర్నీ ప్రారంభం



వాలీబల్ టోర్నమేంట్ ప్రారంభిస్తున్న సర్పంచ్ బేసు,ఎంపిటీసీ కొర్ర నాగరాజు

హుకుంపేట: స్వాతంత్ర్య సమరయోధుడు మఠ్రి కామయ్య వర్థంతి వేడుకలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌ను సర్పంచ్ పాంగి బేసు, ఎంపీటీసీ సభ్యుడు కొర్ర నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం చేకూరుతుందని యువత క్రీడా రంగంలో ఆసక్తి చూపించాలన్నారు. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సారె వితరణ



గ్రామస్తులకు సారె అందజేస్తున్న తణుకు వెంకటరామయ్య

అడ్డతీగల: గిరిజనుల ఆరాధ్య దైవమైన గంగాలమ్మ జాతర నిర్వహణకు పవనగిరి క్షేత్రం నుంచి పుట్టింటి చీర, సారె శుక్రవారం వితరణ చేసినట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. మండలంలోని పణుకురాతిపాలెం, వెదుళ్లకొండ గ్రామస్తులకు పవనగిరిలో వెలసిన గంగాలమ్మ అమ్మవారికి పూజలు చేయించి అమ్మవారి ఘటం, చీర, సారె, పూజాద్రవ్యాలను ఉచితంగా అందజేశామన్నారు.

సోమాలమ్మ జాతరపై కమిటీ సభ్యుల సమావేశం



సమావేశమైన కమిటీ సభ్యులు

అడ్డతీగల: అడ్డతీగల ఇలవేల్పు గ్రామదేవత సోమాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 26 నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు నిర్ణయించారు. ఈ మేరకు జాతర మహోత్సవాల నిర్వహణపై సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఎటువంటి వివాదాలకు తావులేకుండా ఏటా మాదిరిగానే అమ్మవారి జాతర మహోత్సలన శాస్త్రోక్తంగా సంప్రదాయబద్ధంగా వైభవోపేతంగా నిర్వహించాలని తీర్మానించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

కబ్జా స్థలాన్ని కాపాడాలని వినతి



ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలోని భీంపోల్ పంచాయతీ సరియాపల్లి రెవెన్యూలో సర్వే నంబర్ 69/5తో 1.50 ఎకరాల భూమిని బి.నాగేశ్వరరావు అనే వ్యక్తి కంచె వేసి, జేసీబీలతో చదును చేసి కబ్జా చేశారని బాధితుడు అప్పలకొండ ఎస్టీ కమీషన్ చైర్మన్ శంకర్‌రావుకు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. తమ భూమిని కబ్జాదారుడి బారి నుంచి కాపాడాలని కోరారు.దీనిపై ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు రెవెన్యూ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారిస్తానని హామీ ఇచ్చినట్లు అప్పలకొండ తెలిపారు.

ఆత్మీయ సన్మానం



జడ్జి బాబును సన్మానిస్తున్న న్యాయవాదులు

రంపచోడవరం: రంపచోడవరం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ ఇన్‌చార్జి జడ్జిగా పనిచేసిన పి.బాబును స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. అడ్డతీగల జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టులో జడ్జిగా విధులు నిర్వహిస్తూ, రంపచోడవరం ఇన్‌చార్జి మేజిస్ట్రేట్‌గా ఆయన 15 నెలలుగా విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రవిరామ్ భగవాన్, న్యాయవాదులు తదితరులు జడ్జి బాబు సేవలను కొనియాడారు. నూతనంగా నియమితులైన జడ్జి మురళీగంగాధర్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానించారు. న్యాయవాదులు ప్రకాష్, శ్రీనివాసరావు, సత్యప్రసాద్, ప్రభుదాస్‌కుమార్, ప్రకాష్, దత్తాత్రేయ, శ్రీధర్, రమణ, ఎండీ జిలానీ, వెంకటేశ్వర్లు, శివరంజని పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ముత్తగుమ్మి వంతెన



బిరిగూడ వంతెన

- పూర్తయిన బిరిగూడ, ముత్తగుమ్మి, సుత్తిగూడ వంతెనలు
- గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.10.14కోట్లు మంజూరు
- 32 గ్రామాలకు తీరిన సమస్య
- హర్షం వ్యక్తం చేస్తున్న అడవిబిడ్డలు

గత ప్రభుత్వ సాయం..
గిరిజనుల కల సాకారం

ముంచంగిపుట్టు: నిత్యం వందలాది మంది గిరిజనులు రాకపోకలు సాగించే రహదారిలో వర్షాకాలం నాలుగు నెలలు ఉధృతంగా ప్రవహించే వాగుతో రాకపోకలకు పడరాని పాట్లు పడుతూ వచ్చారు. ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి తప్ప వారి కష్టాలు పట్టించుకోలేదు. అయితే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏజెన్సీలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరిగాయి. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మన్య ప్రాంతాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. ఎవరూ ఊహించని విధంగా ఏజెన్సీలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కలిగాయి. ఇందులో భాగంగానే లబ్బూరు జంక్షన్ నుంచి లక్ష్మీపురం పంచాయతీ కేంద్రం మీదగా బుంగాపుట్టు పంచాయతీ కేంద్రం వరకు తారురోడ్డు సౌకర్యాం కల్పించారు. ఈ మార్గంలో అవసరమైన మూడు చోట్ల వంతెన నిర్మాణాలకు పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ ద్వారా రూ.10.14కోట్ల నిధులు సైతం మంజూరు చేసి బిరిగూడ, ముత్తగుమ్మి, సుత్తిగూడ వంతెనలు మొదలు పెట్టారు. ప్రస్తుతం మూడు వంతెనలు పూర్తయ్యాయి. లక్ష్మీపురం పంచాయతీ బిరిగూడ వాగు ఏడాది పొడువునా నీటి ప్రవాహంతో ప్రవహిస్తూ ఉంటుంది. వర్షాకాలంలో నీటి ఉధృతం మరింత పెరిగి వాగు దాటేందుకు ప్రాణాలకు తెగించాల్సిందే. బుంగాపుట్టు, లక్ష్మీపురం పంచాయతీల్లో 26 గ్రామాలతో పాటు ఒడిశాకు చెందిన ఆరు గ్రామాల గిరిజనులు బిరిగూడ వాగుతో ఈ 77 సంవత్సరాలుగా రవాణా కష్టాలు పడుతూ వచ్చారు. చాలా మంది వాగులో కొట్టుకుపోయి ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. **ఇన్నేళ్ల తర్వాత ఆ ప్రాంతీయ గిరిజనుల కష్టాలు తీరాయి. బిరిగూడ వాగుపై వంతెన నిర్మాణానికి గత అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి** సుభద్రలు ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ రాజ్ శాఖ ప్రాజెక్టు ద్వారా రూ.3.55కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీంతో పాటు సుత్తిగూడ గ్రామ సమీపంలో వంతెనకు రూ.3.27కోట్లు, ముత్తగుమ్మి వద్ద రూ.3.32కోట్లతో వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. గత మూడేళ్లగా పనులు జరుగుతూ వచ్చాయి. ప్రసుత్తం మూడు వంతెనలు పూర్తయ్యాయి.మరికొన్ని రోజుల్లో వంతెనలపై నుంచి రాకపోకలు ప్రారంభం కానున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరతోనే వంతెన సమస్యలు, రాకపోకల కష్టాలు తీరాయని ఆ ప్రాంత గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పనులు జరుగుతున్న సుత్తిగూడ వంతెన

జగనన్న ప్రభుత్వంతోనే సమస్య పరిష్కారం



బిరిగూడ వాగు వల్ల వర్షాకాలంలో రాకపోకలకు అవస్థలు పడేవారం. ప్రతి బుధవారం లక్ష్మీపురం వారపు సంతకు వచ్చి వెళ్లేందుకు తాడు, డిప్పల సాయంతో వాగు దాటుతూ వచ్చేవారం. బిరిగూడ, ముత్తగుమ్మి, సుత్తిగూడ వంతెనలు పూర్తి కావడం చాలా సంతోషంగా ఉంది. ఎన్నో ప్రభుత్వాలు మారినా మా ప్రాంత గిరిజనుల కలను నిజం చేసింది మాత్రం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే.

– జన్మెల నోవీన, సర్పంచ్, బుంగాపుట్టు పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం

రాకపోకలకు ఇబ్బందులు తొలిగాయి



లబ్బూరు నుంచి బుంగాపుట్టు వరకు రహదారి, బిరిగూడ, ముత్తగుమ్మి, సుత్తిగూడ వంతెనలతో లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీల గిరిజనుల కళ. గిరిజనుల అవస్థలు తీర్చాలనే ఉద్దేశంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, పంచాయితీరాజ్ అధికారుల దృష్టి తీసుకువెళ్లి రహదారి, మూడు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాము. గతంలోనే లబ్బూరు నుంచి బుంగాపుట్టు రహదారి పూర్తి చేయించాం.ఇప్పుడు వంతెనలు పూర్తి కావడంతో రెండు పంచాయతీల గిరిజనుల రాకపోకలకు మార్గం సుగుమమైంది.

– జల్లిపల్లి సుభద్ర, జెడ్పీ చైర్‌పర్సన్, ఉమ్మడి విశాఖ జిల్లా

త్వరలో అందుబాటులో వంతెన

లక్ష్మీపురం నుంచి బుంగాపుట్టు మార్గంలో బిరిగూడ, ముత్తగుమ్మి వంతెన పనులు పూర్తయ్యాయి. ప్రసుత్తం సుత్తిగూడ వంతెన పనులు జరుగుతున్నాయి. వంతెనలకు ఇరువైపులా అప్రాచ్ రోడ్డు వేయడం మినహా అన్ని పనులు పూర్తయ్యాయి.మరి కొన్ని రోజుల్లో వంతెనలపై నుంచి రాకపోకలు జరుగుతాయి.

– జి.వినీల్, పీఆర్ ప్రాజెక్టు జేఈ, ముంచంగిపుట్టు

నీటితొట్టెలు ప్రారంభం



పశువుల నీటితొట్టెలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎటపాక: మండలంలోని గొరిదేవిపేటలో ఉపాధి పథకం ద్వారా నిర్మించిన పశువుల దాహర్తి తీర్చే నీటి తొట్టెలను సర్పంచ్ శివకనకరాజు, వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు తదితరులు శుక్రవారం ప్రారంభించారు. ఉప సర్పంచ్ నర్సింహారావు, రాము, లక్ష్మణరావు, నాగేశ్వరరావు, రఫీ, చిన్నోడు, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు



ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్‌లోని ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కళాశాలలో ఎంపీసీలో–40, బైపీసీలో–40 సీట్లు ఉన్నాయని, వాటిలో ఎస్టీ కేటగిరీకు– 36, ఓసీకు–1, బీసీకు–1, ఎస్సీకు–1, ఏఈక్యూకు–1 సీట్లు ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ ఏడాది 10వ తరగతి ఉత్తీర్ణున వారు మాత్రమే అర్హులని తెలిపారు. https:// twreiscet. apcfss. in/ tw-inter-regular-form వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాల కోసం 9490957248, 9490876026 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మన్యం బంద్ విజయవంతం



వై.రామవరంలో ఆందోళన చేస్తున్న నాయకులు



అడ్డతీగలలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న ఆదివాసీలు



వై.రామవరంలో బంద్‌లో పాల్గొన్న గిరిజన సంఘం నాయకులు



లక్ష్మీపురంలో జాతీయ రహదారిపై రాస్తారోకో



చింతపల్లి-నర్సీపట్నం రహదారిపై బైఠాయించిన నాయకులు



ముంచంగిపుట్టులో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

- బంద్‌కు మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాలు
- ప్రత్యేక డీఎస్సీ ప్రకటించే వరకు ఉద్యమం
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



పెదబయలులో బంద్ పాల్గొని మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, నాయకులు

ముంచంగిపుట్టు: జీవో నెంబర్–3ను పునరుద్ధరించాలని, గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ, అఖిలపక్ష నాయకులు, డీఎస్సీ సాధన కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన మన్యం బంద్ విజయవంతమైంది. వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. పర్యాటక ప్రదేశాలతో పాటు హోటళ్లు మూతబడ్డాయి. ఆర్టీసీ బస్సు సర్వీసులు, ప్రైవేట్ వాహనాల రాకపోకలు నిలిచాయి. నాయకులు రహదారులపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని, ఐటీడీఏ పరిధిలో స్పెషల్ డీఎస్సీ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శత శాతం గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని రాజకీయ, ప్రజాల సంఘాలు డిమాండ్ చేశారు.

చంద్రబాబు హామీలు అమలుచేయాలి: అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం

ముంచంగిపుట్టు మండలంలోని జరిగిన బంద్‌లో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్ పర్సన్ పాల్గొని మద్దతు తెలిపారు. కుజభంగిలో వంటవార్పు కార్యక్రమం చేసి రోడ్డుపైన భోజనాలు చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, జీవో నెంబరు–3 పునరుద్ధరణతో పాటు ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్పంచులు బాబూరావు, సుభాష్‌చంద్ర, త్రినాథ్, ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, సుబ్బలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నేతలు జగబంధు,కొండలరావు, సూరయ్య, మూర్తి, ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ,గిరిజన సంఘం, యూటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ప్రకటనతో కూటమి ప్రభుత్వం మోసం: జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పెదబయలు: మండలం కేంద్రంలో నిర్వహించిన బంద్‌లో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ వల్ల గిరిజనులకు ఎటువంటి లబ్ధి చేకూరలేదన్నారు. గిరిజన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు మోసం చేశారన్నారు. ఆదివాసీలకు ప్రత్యేక డీఎస్సీ ప్రకటించే వరకు పోరాటం సాగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు, సీపీఎం నాయకులు సన్నిబాబు, కొండబాబు, సింహాచలం, కనకరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలో జరిగిన బంద్‌కు వైఎస్సార్‌సీపీ నాయకులు రవిప్రసాద్, అరుకు నియోజకవర్గ పార్టీ ప్రధాన కార్యదర్శి గండేరు చినసత్యం తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలో జరిగిన బంద్‌లో జెడ్పీటీసీ దీసరి గంగరాజు, సీపీఎం నాయకులు నాగులు, కొండలరావు, దేముడమ్మ, మోహన్, సుబ్బారావు, గోవింద్ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలో జరిగిన బంద్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు సింహాచలం, గుంటసీమ, కితలంగి సర్పంచ్‌లు జి.నాగేశ్వరరావు, వై.సుబ్బారావు, మండల పార్టీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు పి.రాంప్రసాద్, గణపతి, రామనాయుడు. సీపీఎం నాయకులు పోతురాజు, సురేష్, ఉద్యోగ సంఘ నాయకులు కన్నయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన బంద్‌లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండం నాయుడు, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్ కిముడు రాంబాబు, జిల్లా పార్టీ యూత్ అధ్యక్షుడు గబ్బాడి శేఖర్, నాయకులు నారాయణ రాజు, కోటేశ్వరరావు , బ్రహ్మలింగం, రాము, పండన్న, దీనబంధు, కెవీ. రామకృష్ణ, మణికంఠ తదితరలు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన బంద్‌లో గిరిజన సంఘం నాయకులు, చిన్నయ్యపడాల్, ధనుంజయతో పాటు ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య, నాయకులు జల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. సీఐ వినోద్‌బాబు, ఎస్ఐలు వెంకరటమణ, వెంకటేశ్వరరావులు బందోబస్తును పర్యవేక్షించారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన బంద్‌లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ నూకాలు, సీపీఎం, సీపీఐ, గిరిజన సంఘం నాయకులు సూరిబాబు, దేముడు, పాపారావు, కృష్ణ తదితరలు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి/సీలేరు: మండలంలో జరిగిన బంద్‌లో ఎంపీపీ బోయినకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకుడు గిరి తదితరులు పాల్గొన్నారు. సీలేరు జరిగిన బంద్‌లో దండకారణ్య విమోచనే సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్‌ఉకమార్, సర్పంచ్ పాంగి దుర్గో తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు బందోబస్తు నిర్వహించారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన బంద్‌లో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలో జరిగిన బంద్‌లో సీపీఎం నాయకులు రాజులు, సంతోష్ కుమార్, ఎంపీపీ కారం లక్ష్మీ. సర్పంచ్ పూనెం సరోజిని. ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, నాయకులు సుందరయ్య, చినబాబు, పాండు, సూరి, మల్లయ్య, పద్మారావు, వెంకటేశ్వర్లు, కన్నయ్య, మల్లయ్య, గంగరాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన బంద్‌లో గిరిజన సంఘం నేతలు తమ్మయ్య, బాబుబొర్రయ్య, సీతారామయ్య, బాబు, సర్పంచ్ సోడెశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన బంద్‌లో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

వై.రామవరం: మండలంలో జరిగిన బంద్‌లో నాయకులు శాంతిరాజు, మల్లికార్జునరావు, లక్ష్మణ రెడ్డి, చంద్రబోస్, బాబు, కొండబాబు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన బంద్‌లో నాయకులు అర్జున్‌దొర, భద్రయ్య, రాము, వెంకట్రావు, సూరిబాబు, శేఖర్, జంపన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



వి.ఆర్.పురంలో రాస్తారోకో చేస్తున్న గిరిజన సంఘం నాయకులు



కూనవరంలో బంద్‌లో పాల్గొన్న నాయకులు



అనంతగిరిలోని బంద్‌కు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ కుంభా రవిబాబు



గూడెం కొత్తవీధిలోని బంద్‌లో పాల్గొన్న ఎంపీపీ బోయినకుమారి, నాయకులు



సీలేరులో నాయకుల నిరసన



పెదబయలులో బంద్ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు



డుంబ్రిగుడలో నిరసన తెలుపుతున్న నాయకులు



మూతబడిన పర్యాటక కేంద్రం చాపరాయి



జి.మాడుగులలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు



కాకరపాడు జాతీయ రహదారిపై బైఠాయించిన ఎంపీపీ, సీపీఎం, సీపీఐ నేతలు

ఆధునిక పద్ధతులతో ఆశాజనకంగా దిగుబడి

దేవరాపల్లి : ఆధునిక వ్యవసాయ పద్ధతులలో సాగు ద్వారా వేరుశనగలో ఆశాజనకంగా దిగుబడి వస్తుందనడానికి సీతంపేట రైతే నిదర్శనమని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, సౌజన్య, సత్తిబాబు అన్నారు. నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేటలో రైతు అచ్చింనాయుడు సాగు చేసిన వేరుశనగ పంటను ఏవో ఎల్.వై. కాంతమ్మతో కలిసి శుక్రవారం సందర్శన చేశారు. గ్రామానికి చెందిన రైతు ఆదిరెడ్డి అచ్చింనాయుడు టిసిజిఎస్–1694 రకం వేరుశనగ పంటను సాగు చేశారు. ఎకరానికి 60 కేజీల విత్తనం నాటగా, 1200 కేజీలకు పైబడి దిగుబడి వచ్చిందని, సాగు ఖర్చు రూ. 23,600 కాగా, రూ. 50వేలుకు పైబడి రాబడి వచ్చినట్టు రైతు అచ్చింనాయుడు తెలిపారు.

ప్రతి రైతు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని అవగాహన కల్పించారు. వీరి వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవం

నర్సీపట్నం : బలిఘట్టం ఉత్తరవాహినిలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం ఈ ఆలయాన్ని దత్తత తీసుకున్నారు. వారి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం, అన్నవరం దేవస్థానం అర్చకులు స్వామి వారు, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యావాహచనంతో పాటు స్వామి వారు అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, అంకురారోపణ కార్యక్రమాలు నిర్వహించారు.